# విద్యార్ధులు క్రీడా స్ఫూర్తిని పెంపోందించుకోవాలి - ఎమ్మెల్యే వర్మ



పితాపురం : విద్యార్ధులు క్రీడా స్ఫూర్తిని పెంపోందించుకోవాలని పితాపురం ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ హితవు పలికారు. శనివారం ఉదయం పితాపురం మండలం విరవ గ్రామంలో స్ధానిక జడ్పీహైస్కూల్ ఆవరణలో దాసరి సురేష్ స్మారక 65వ జిల్లా స్థాయి కబ్బాడీ పోటీలను ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలను ఈ పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్ధుల్లో క్రీడాస్ఫూర్తి మరింత పెరుగుతుందని, జాతీయస్థాయి క్రీడాకారుడైన దాసరి సురేష్ పేరున ఆటల పోటీలు నిర్వహించడం చాలా ఆనంద దాయకమన్నారు. జిల్లాస్థాయి నుండి జాతీయస్థాయికి ఎదిగే విధంగా విధ్యార్ధులు తమ క్రీడా నైపుణ్యం అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఆటస్థలానికి రూ.4.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఆటస్థలాన్ని ఈ నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, బాస్కెట్‌బాల్, కోకో, వాలీబాల్ కోర్టులు సైతం ఈ పాఠశాలకు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. రాబోయే ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి పాఠశాలకు ప్రహారీ గోడ నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. క్రీడాకారులతో కలిసి ఎమ్మెల్యే కబ్బాడీ ఆడారు. ఈ కార్యక్రమంలో బర్ల అప్పారావు, సకుమళ్ల గంగాధర్, నడిగట్ల సత్యన్నారాయణ, తమ్మన బోయిన వెంకటేశ్వరరావు, మడికి సన్యాసిరావు, సకుమళ్ల నాగబాబు, మడికి సన్యాసిరావు, బవిరిశెట్టి రాంబాబు, ఉలవకాయల దేవేంద్రుడు మరియు క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

విశాఖపట్నం : దాలిరాజు సూపర్ మార్కెట్ 10వ వార్షికోత్సవం సందర్భంగా అక్కయ్యపాలెం, సంఘం ఆఫీస్ దరి ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. ఆర్థో, గైనాకాలిజీ, పిల్లలకు, జనరల్, షుగర్, చర్మవ్యాధులు తదితర విభాగాలకు సంబంధించి స్పెషలిస్టులతో ఈ శిబిరం ఏర్పాటుచేశారు. అధిక సంఖ్యలో ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకున్నారు. అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు పంపిణీ చేశారు. ఈ మేరకు దాలిరాజు సూపర్ మార్కెట్ సంస్థ ఎండీ దాలిరాజు మాట్లాడుతూ వస్తువుల అమ్మకాల్లో ముఖ్యంగా నాణ్యత, సరసమైన ధరలు గత అనేక సంవత్సరాలు అందించడంవలన వినియోగదారుల ఆదరణ పెద్ద సంఖ్యలో లభించిందన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా వ్యాపారం కొనసాగించడం జరుగుతుందన్నారు. నేడు 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగా నగరంలో ప్రముఖ డాక్టర్లతో సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. డాక్టర్లు పి. అశోక్‌కుమార్, సిహెచ్ నిర్మల, బిఎస్ చక్రవర్తి, చౌదరిబాబు, జి రామకృష్ణ, రవిచంద్రవర్మ, ఎ. స్రవంతి, నేతృత్వంలో ఈ వైద్యశిబిరం జరిగింది.

# పేదలకు వైద్యమందించండి

## రంగరాయ కళాశాల దినోత్సవంలో కలెక్టర్



కాకినాడ : వైద్య విద్య పూర్తిచేసిన తర్వాత పేదలకు సేవచేయాలని జిల్లా కలెకర్ కార్తికేయ మిశ్రా విద్యార్థులకు సూచించారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మిగతా విద్యార్థుల కంటే వైద్యవిద్య అభ్యసించేవారు అదనంగా పుస్తకాలతోనే కుస్తీ పడుతుంటారు. వారు చదివే గదులు వెయిట్ లిఫ్టింగ్ చేసే వేదికగా కనిపిస్తుంటాయి. కష్టపడి విద్యనభ్యసిస్తున్న మీరు భవిష్యత్‌లో ఎంచుకున్న రంగంలో రాణించాలన్నారు. రాష్ట్రపతి పురస్కార గ్రహీత, కళాశాల పూర్వ విద్యార్థి కేవీ కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం గ్రంథాలయాల్లో గడపాలన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపల్ ఆర్.మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి ట్రస్ట్ వారి ఆర్థిక సహాయం



విశాఖపట్నం : అభయ ఆంజనేయస్వామి ట్రస్ట్ మాధవధార వారు ఏర్పాటు చేసిన అభయ హస్తము వితంతువులకు, పిల్లల చదువు నిమిత్తము పథకం ద్వారా ప్రతి 15 రోజులకు 10,000 చొప్పున రూపాయలు ఒక కుటుంబా నికి డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుచున్నది దీనిలో భాగంగా ఈ రోజు అంబేద్కర్ కోలనీ వాసి కాపు అరుణ వారికి సనపల చంద్ర మౌళి ఆర్ధిక సహాయములో ఈ రోజు గౌరవ అతిధి యైన మాధవధార టీచర్స్ పెడరేషన్‌అద్యక్షలు సింహాద్రిఅప్పుడు మరియు ట్రస్ట్ చైర్మన్ సనపల చంద్ర మౌళి చేతులు మీదగా లబ్దిదారు నికి పది వేల రూపాయలు అంధజేయడం జరిగినది.

ఈ కార్యక్రమములో సనపల ఉమాపతి, గుంపుల శరత్ బాబు, రూప , శ్రీధర్ మరిము లబ్దిదారులు మరిము ఈ కార్యక్రమములో 25 వితంతు కుటుంబాలు పాల్గున్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం




రావులపాలెం : రావులపాలెంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఉదయం పోలీస్ స్టేషన్ నుండి నేషనల్ హైవే మీదుగా ర్యాలీగా పోలీస్ అమరవీరులకు జోహార్, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలతో పలు స్కూళ్ళు, కాలేజీ విద్యార్ధులు, సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు, ప్రజలు రావులపాలెం సి.ఐ. బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, పోలీసు సిబ్బందితో కలిపి ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వృత్తి మీద అంకిత భావంతో పనిచేసి ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం అహర్నిశలు పాటుపడే పోలీసులు వారి కుటుంబ సంక్షేమం కన్నా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకే పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, కుడుపూడి శ్రీనివాస్, ద్వారంపూడి వెంకటరెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, కంకటాల వెంకటరత్నం (నాని), పోతంశెట్టి కనికిరెడ్డి, ఛాంబర్ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, జక్కంపూడి వెంకటస్వామి, సయ్యపరాజు రామకృష్ణంరాజు, పెచ్చెట్టి చిన్నారావు, ప్రధానోపాధ్యాయులు సుబ్బరాజు, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్ధులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు పట్టించుకోని పోలీసులు

విశాఖపట్నం : ఇళ్లు ఖాళీ చేయమని జిల్లా ఆరవ ఆదనపు న్యాయమూర్తి ఇచ్చిన ఆదేశాలను పోలీసులు తుంగలోకి తొక్కారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఇందిరానగర్ కాలనీ, పాత డైరీఫరాంకి చెందిన కస్తూరి లక్ష్మణరావు భార్య కస్తూరి జగన్మోహిని నివాసముండేది. ఆ ఇంటిని నక్కా శ్రీనివాసరావు, చలమకూరి రమ్యలు ఆక్రమించారు. ఈ విషయమై జగన్మోహిని కోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. కోర్టు జగన్మోహినికు అనుకూలంగా తీర్పునిచ్చింది. అంతేకాకుండా ఆరిలోవ పోలీసులకు ఇళ్లు ఖాళీ చేయించమని ఆదేశాలు జారీచేసింది. అయితే పోలీసులు ప్రతివాదుల నుంచి భారీగా ముడుపులు అందుకొని ఇళ్ళు ఖాళీచేయించలేదు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను తుంగలోకి తొక్కి శ్రీనివాసరావు, రమ్యలకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని పిటిషనర్ జగన్మోహిని ఆరోపిస్తున్నారు. కోర్టు ఆదేశాలతో అమీను వెళితే ఇంటిలోకి రాకుండా ప్రతివాదులు అడ్డుకున్నారనీ, ఇది ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఇకనైనా కోర్టు ఆదేశాలను అమలయ్యేలా పోలీసు ఉన్నతాధికారులు చూడాలని ఆమె కోరుతున్నారు.

# బిజెపీ 11వ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం



విశాఖపట్నం : ఆదివారం భారతీయ జనతా పార్టీ 11వ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షులు వి. నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఈ నెల 27వ తేదీన 11వ డివిజన్‌లోని అన్ని పూలింగ్ బూత్ల సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. అలాగే పూలింగ్ బూత సభ్యుల వివరాలతో పాటు ఫోటోలు, ఆధార్ కార్డ్ నెంబర్, ఓటర్ కార్డ్ మరియు ఇతర విషయాలు పొందుపరచడం కోసం వివరాలు సేకరించడం జరుగుతుంది అని నగర అధ్యక్షులు వీ నాగేంద్ర తెలియచేసారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షులు దీ సంజీవ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి వీ రవీంద్రరెడ్డి, వి బ్రహ్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిలెండర్‌కు అధికంగా వసూళు చేస్తే చర్యలు తీసుకుంటాం

కొత్తవలస: మండలంలో హెచ్‌పిసిఎల్‌కి చెందిన ప్రియదర్శిని గ్యాస్ ఎజెన్సీ నిర్వాహకులు, గ్యాస్ బాయ్‌లు, గ్యాస్ సిలెండర్ల పంపిణీలో లబ్దిదారుల నుంచి అధిక మొత్తంలో వసూళ్ళు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారితో సమావేశమయ్యారు. గ్యాస్ పంపిణీను పిర్యాదుల రావడంతో ఆయన స్పందించారు. 5 కిలోమీటర్ల వరకు ఉచితంగా లబ్దిదారులకు అందించాలని, 5 కిలోమీటర్లు దాటితే కిలోమీటర్‌కి 1రూపాయి చొప్పున లబ్దిదారుల నుంచి వసూలు చేయాలన్నారు. అంతకంటే వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని అన్నారు. గ్యాస్ నిల్వలపై గ్యాస్ నిర్వాహకులు వెంకటరావుతో చర్చించారు.

# హరేకృష్ణ మూవ్ మెంట్ దీపోత్సవము



విశాఖపట్నం : 18వ రోజు ఆదివారం సాయంత్రము 6 గంటలకు నుంచి 8.30 గంటల వరకు ఎంవీపీ కాలనీలోని హరే కృష్ణ మూవ్మెంట్ నందు నిర్వహించడము జరిగింది . దామోదర మాసంలో ఆదివారము కావడముతో భక్తులు అధికసంఖ్యలో ఫల్గుణి కృష్ణ భగవానుని దర్శనము అనంతరము నేయి దీపాలతో ఆరాధించడం జరిగింది .

18వ రోజు దీపోత్సవములో డా నిష్కించిన భక్తదాస హరేకృష్ణమూవ్మెంట్, విశాఖపట్నం అధ్యక్షులు కార్తీక మాసము ప్రాముఖ్యతను గురించి భక్తులకు తెలియ పరచినారు. హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యములో భక్తుల సౌకర్థ్యం అందరు ఎంవీపీ కాలనీ రావడము ఇబంది కావున భక్తులకు అందుబాటులో కార్తీకమాసము 30 రోజులు అనగా ఈ నెల 22వ తేదీ నుండి నవంబర్ 18వ తేదీ వరకు పాండురంగాపురం పాండురంగ స్వామి మందిరములో మరియు సీతమ్మధారలోని కృష్ణ మందిరమునందు కార్తీకమాస దీపోత్సవం నిర్వహించడము జరుగుతున్నది. భక్తులు ఈ అవకాశమును ఉపయోగేంచు కొనగలరని డా నిష్కించిన భక్తదాస హరేకృష్ణమూవ్మెంట్, విశాఖపట్నం అధ్యక్షులు తెలియ జేసినారు.

**కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన**:

వైదిక చంద్ర మానములో కార్తీక మాసము అత్యంత పవిత్రమైనది. అన్ని మొక్కలలో పవిత్ర తులసి మొక్క అంటే నాకు చాలా ప్రియమైనది. అన్ని నెలల్లో కార్తీక మాసము ప్రియమైనది, తీర్థ స్థలాల్లో ద్వారకా మిక్కిలి ప్రియమైనది, మరియు అన్ని రోజులలో ఏకాదశి మిక్కిలి ప్రియమైనది (పద్మపురాణము, ఉత్తరకాండ 112.3) ఏవిధంగా అన్ని యుగాలలో సత్యయుగము ఉన్నతమైనదో, శాస్త్రాలన్నింట వేదాలు ఉత్తమమైనవో, నదులన్నింట గంగానది ఉత్తమమైనదో, అదేవిధంగా మాసాలన్నింటిలో కార్తీక మాసము ఉత్తమమైనది మరియు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైనది. (స్కంధ పురాణము)

అన్ని పుణ్యనదులలో స్నానము చేయుట మరియు సంపదను దానము చేయుట వల్ల వచ్చే ఫలము కంటే కార్తీక వ్రతము చేయుట వల్ల కలిగే ఫలితము కోటి రెట్లు ఎక్కువ.

# ఘనంగా సత్యప్రమోద ఆరాధన



కాకినాడ : కాకినాడ మధ్వసభ ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తరాధిమఠాధీశులు శ్రీ సత్యప్రమోద తీర్థస్వామీజీ ఆరాధన ఘనంగా నిర్వహించారు. తొలుత సత్యప్రమోద మృత్తికా బృందావనానికి మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం పుష్పాలంకరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మధ్వసభ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ సత్యప్రమోద తీర్థ స్వామీజీ శతమానోత్సవ సందర్భంగా నవంబర్‌లో రానున్న పాదుకాయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. స్వామీజి 100 సం॥ల జన్మోత్సవ సందర్బంగా కాకినాడ నగరంలో విశేషంగా ఆధ్యాత్మికర్యాలీని నిర్వహిస్తున్నామని, సత్యప్రమోదతీర్థస్వామీజి చేతులమీదుగా ప్రతిష్టఅయిన కాకినాడ గొడారిగుంటలోనున్న శ్రీ రమాసహిత సత్యదేవ మందిరంలో పాదుకాపూజ మరియు శిష్యులకు యాతగిరి మధ్వేష్‌చే సత్కార కార్యక్రమం జరుగుతుందన్నారు.

మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్‌మాట్లాడుతూ సత్యప్రమోదతీర్థుల నామస్మరణే ఎంతో మహిమను చేకూరుస్తుందని అటువంటిది వారి మృత్తికా బృందావనం కాకినాడలో కలిగి వుండడం అదృష్టంగా ప్రస్తావించారు. స్వర్గీయ పి.వి.ఆర్.కె. ప్రసాద్ స్వీయ పర్యవేక్షణలో ఈ బృందావనాన్ని యాతగిరి భీమ్‌సేన్ ఆచార్ ప్రతిష్టించడం జరిగిందని గుర్తుచేసారు. చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మధ్వగురువుల మృత్తికా బృందావనాలు విశేషంగా వున్నాయని క్రమంతప్పకుండా ఆరాధనోత్సవాలు మధ్వసభ కమిటి నిర్వహిస్తు మధ్వజనులకు వారి అనుగ్రహాన్ని వారు అందిస్తున్నారని కొనియాడారు. ఇటువంటి ఎంతో మహిమ కలిగిన బృందావనాలను నిత్యము దర్శించుకోవడానికి ప్రతీఒక్కరు శ్రద్ధచూపాల్సింది గా కోరారు. ప్రతీ ఆదివారం మధ్వాచార్యులవారు మనకు అందచేసిన స్తోత్రాలలో కొన్నింటిని మాధ్వగృహస్తులకు పాఠంరూపంలో వివరిస్తున్నానని మరికొంతమంది ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగాకోరారు.

మధ్వసభ ఆచార్యకమిటీ చైర్మన్ జర్నలిస్ట్ పరశురామ్ మాట్లాడుతూ సత్యప్రమోదులవారితోవున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వారిచే ప్రతిష్టించబడిన శ్రీ రమాసహితసత్యన్నారాయణ స్వామివారి పూజా కైంకర్యాలను క్రమం తప్పకుండా మాధ్వగృహస్తుల సహకారంతో విశేషంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అపర సత్యధ్యానులవారిగా కీర్తించబడిన గురువులు నడయాడిన ఈపుణ్యభూమిలో వారు అందించిన ఆధ్యాత్మిక సంపదను పరిరక్షించడానికి ప్రతీఒక్కరు కృషిచేయాల్సిందిగా విజ్ఞప్తిచేసారు. స్వామీజి 100 సంవత్సరాల ఉత్సవాన్ని అందరూ విజయవంతం చేయడానికి మధ్వసభ కమిటీ చేస్తున్న కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించాల్సిందిగా కోరారు. రాజమండ్రి సత్యన్నారాయణస్వామి ఆలయ ప్రధానఅర్చకులు యాతగిరి నరసింహాచార్ మాట్లాడుతూ సత్యప్రమోద తీర్థస్వామీజి దర్శన భాగ్యమే పూర్వజన్మ శుకృతమని 50 సం॥పాటు నిర్విఘ్నంగా శ్రీ మూలరామ దేవుల పూజను నిర్వహించిన అపరోక్షజ్ఞానిఅని భక్త్యాంజలి ఘటించారు. ఇంద్రునిలాగ మధ్వమత ప్రపంచంలో అనేకమందికి కరుణ, ఆధ్యాత్మిక పునరజన్మలు ప్రసాదించిన గొప్పవ్యక్తని కొనియాడారు. అనంతరం 5మందిని ఆరాధన సందర్భంగా మైలవరపు సోదరులు శ్రీనివాసాచార్, జైగణేష్ రామకృష్ణ ,స్వామివెంకట రమణలు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో మధ్వసభ ఆచార్యులు యాతగిరి పరశురామ్, కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావు, కోశాధికారి వేముగంటి రాము, సంయుక్త కార్యదర్శులు కందాళం నరశింహారావు, పరశురామ్, కార్యవర్గ సభ్యులు జమ్మి రవీంద్ర, ప్రేమ్‌కుమార్, ఉదయగిరి శేషగిరరావు, నేత్రగంటి శేషగిరిరావు, అదనపు కోశాధికారి రాచూరి శేషగిరిరావు, రామ్మూర్తి, డా. సుసర్ల వెంకటరమణ, సుసర్ల చలపతితోపాటు భజనమండలి కార్యదర్శి కందాళం మాధవి, ఉపాధ్యక్షురాలు రాచూరి లక్ష్మి, తాడూరి చంద్రావతితోపాటు పలువురు పాల్గొన్నారు.

